క్లుప్తంగా

అవార్డుకు ఎంపిక


ఆర్ట్ శ్రీనివాసులు

నందికొట్కూరు: జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ హైదరాబాద్ వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిత్రానికి నంది అవార్డు వచ్చినట్లు ఆర్ట్ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. వల్లూరి ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా గత నెల 3వ తేదీన లలితా కళల గురించి చిత్రలేఖనం గీసి పంపించానన్నారు. ఉత్తమ ప్రతిభకనబరచడంతో నంది అవార్డు ప్రకటించారన్నారు. ఈ నెల 17న రవీంద్రభారతిలో మంత్రి ఎర్రమెల్లి దయాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జూపాడుబంగ్లా: సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ పుల్లయ్యయాదవ్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని తర్తూరు గ్రామసచివాలయాన్ని తనిఖీ చేశారు. సకాలంలో విధులకు హాజరుకాని వీఆర్వో చంద్రశేఖర్‌నాయుడు, సచివాలయ ఉద్యోగులపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లితగిన చర్యలు తీసుకొనేలా చేస్తామని హెచ్చరించారు.

వైఎస్సార్ బీమా సాయం

మిడుతూరు: మండల పరిధిలోని తలముడిపి గ్రామానికి చెందిన తిమ్మయ్య అనే వ్యక్తి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ. 10 వేలు నామినీ అయిన భార్య శేషమ్మకు సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సామన్న చేతుల మీదుగా బుధవారం అందజేశారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ


గిరిజన చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మహమ్మద్ జబీర్

కొత్తపల్లి: తల్లీబిడ్డలను రక్తహీనత నుంచి కాపాడేందుకు పౌష్టికాహారం తోడ్పాటునిస్తుందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ మంగవల్లి, ఎర్రమఠం పీహెచ్‌సీ వైద్యులు మహమ్మద్ జబీర్ అన్నారు. గిరిజనులు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్టును సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం మండలంలోని పెద్ద గుమ్మడాపురం గిరిజన గూడెంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. గిరిజనులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ, ఎంపీహెచ్ఓ చంద్రశేఖర్, రాజేష్, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

మహానంది: మహానంది ఆలయ పరిసరాలతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓపెన్ డ్రింకింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పవిత్రమైన పుణ్యక్షేత్రం పరిసరాల్లో మద్యం సేవించడం, లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించడం లాంటి వాటిపై నిరంతర నిఘా ఉంచామన్నారు.

స్పందన వాయిదా

మహానంది: బండిఆత్మకూరులో ఈ నెల 15వ తేదీన జరగాల్సిన జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం వాయిదా పడినట్లు ఎంపీడీఓ వాసుదేవగుప్త బుధవారం తెలిపారు. అనివార్యకారణాల వలన 20వ తేదీకి వాయిదా పడినట్లు చెప్పారు.

బాధ్యతల స్వీకరణ


నూర్జహాన్

జూపాడుబంగ్లా: ఎంపీడీఓ కార్యాలయ నూతన సూపరింటెండెంట్‌గా నూర్జహాన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు మైనార్టీ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె కొంతకాలంగా మెడికల్ లీవులో ఉన్నారు. జూపాడుబంగ్లా సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి ఇటీవల పదోన్నతిపై వైఎస్సార్ కడప జిల్లాకు వెళ్లారు. ఆమె స్థానంలో నూర్జహాన్‌ను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

కాటాలకు ముద్రలు తప్పనిసరి


కాటలకు ముద్రలు వేస్తున్న అధికారులు

మిడుతూరు: ప్రభుత్వ చౌక దుకాణ డీలర్లు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ కాటలకు ముద్రలు వేయించుకోవాలని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ అనిత అన్నారు. మండలంలోని 33 రేషన్ దుకాణదారులకు సంబంధించిన ఎలక్ట్రానిక్ కాటాలకు ముద్రలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రమౌళి, నాగరాజు, రాఘవేంద్ర, డీలర్లు పాల్గొన్నారు.

పేదలకు వరం.. వైఎస్సార్ పింఛన్ కానుక


నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి


కోనేటమ్మపల్లిలో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి

నందికొట్కూరు రూరల్ : వైఎస్సార్ పింఛన్ కానుక పేదలకు వరంలాంటిదని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలు, కుల, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం జగనన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అల్లూరులోని గ్రామసచివాలయం వద్ద వైస్ ఎంపీపీ కట్టామంజుల నూతన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రనాయుడు, రామానాయుడు పాల్గొన్నారు.

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుక పేదప్రజలకు వరంలాంటిదని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నందికుంట సచివాలయంలో సర్పంచు నిత్యలక్ష్మీదేవి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే గ్రామంలో 12 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇందులో వికలాంగులు-1, వితుంతు- 4, వృద్ధాప్య పింఛన్లు- 7 మంజూరు అయ్యాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

పాములపాడు: మండలంలో కొత్తగా మరో 149 పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ గోపీకృష్ణ బుధవారం తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులు పింఛన్ దారులకు నగదును అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పగిడ్యాల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని మండల జెడ్పీటీసీ పుల్యాల దివ్య అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయం-1 భవనంలో సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న అధ్యక్షతన కొత్త పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

మిడుతూరు: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో 122 మందికి లబ్ధిదారులకు నూతన పింఛన్లు అందజేసినట్లు ఎంపీడీఓ జీఎస్ఎస్‌రెడ్డి తెలిపారు. బుధవారం అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్‌ల, ఎంపీటీసీల ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో జయలక్ష్మమ్మ, రామచంద్రుడు, జీవరత్నం, ఉపసర్పంచ్ తువ్వా లోకేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: అవ్వా, తాత, అక్కా, చెల్లెమ్మలు, వికలాంగులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని సర్పంచులు శ్యామలమ్మ, మాధవరం ప్రకాశం, నాగార్జునరెడ్డి, పీఎం నాగిరెడ్డి, ఈశ్వరరెడ్డి, వంగల లక్ష్మీదేవి, బాలమద్దిలేటి అన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. మండలానికి కొత్తగా 107 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సామేలు, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివానందరెడ్డి, మాధవరం రంగస్వామి, కర్ణ, రసూల్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు

నందికొట్కూరు: సీఎం జగనన్న ప్రభుత్వం అర్హతే ప్రమాణికంగా తీసుకుని అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 8వ సచివాలయం పరిధిలోని 16, 17 వార్డులలో అర్హులైన వారికి చైర్మన్, కౌన్సిలర్లు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి పింఛన్లు రాని వారి దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అశోక్, లాలు ప్రసాద్, చిన్నరాజు, రవూఫ్, కృష్ణవేణి, సమీరాబాను, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉస్మాన్‌బేగ్, రమేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


నందికుంటలో పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం


పగిడ్యాలలో నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ పుల్యాల దివ్య

కోలుకోలేక మహిళ మృతి

పగిడ్యాల: వాంతులు, విరేచనాలతో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న పగడం ఏసమ్మ(62) అనే మహిళ కోలుకోలేక బుధవారం మృతి చెందింది. పగిడ్యాల దేవనగర్ కాలనీకి చెందిన మృతురాలు మూడు రోజుల క్రితం వాంతులు, విరేచనాలతో బాధపడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరింది. అక్కడి వైద్యులు మోహన్ పరీక్షించి సెలైన్ బాటిల్స్ పెట్టి సోమవారం రాత్రి నందికొట్కూరు కమ్యూనిటీ హెల్త్ కేంద్రానికి రెఫర్ చేశారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఉదయం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందింది.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

ఆత్మకూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రాబిన్‌సన్ మాదిగ, బుజ్జి, దరగయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్మికులు నిరసన దీక్షను చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగయ్య, దేవసహాయం, దరగరాజు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటను దున్నేసిన రైతు

జూపాడుబంగ్లా: ఎన్నిమందులు పిచికారీ చేసినా మిర్చిపంటకు బింగితెగులు అదుపులోకి రాకపోవడంతో తంగడంచ గ్రామానికి చెందిన డానియేల్ అనే రైతు బుధవారం రోటావేటర్‌తో పంటను దున్నేశాడు. నాలుగు మాసాల క్రితం అమూల్య రకం మిర్చి పంటను సాగుచేసినట్లు రైతు తెలిపాడు. పంటసాగు చేసినప్పటి నుంచి బింగితెగులుతో పాటు చీడపీడలు అధికం కావడంతో రసాయనిక మందులు పిచికారీ చేశానని, ఇప్పటి దాకా రూ.70వేల పెట్టుబడి అయిందని చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న ధ్యేయం


బ్రాహ్మణకొట్కూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- బ్రాహ్మణకొట్కూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

నందికొట్కూరు రూరల్ : అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు సచివాయలం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు హరిసర్వోత్తమరెడ్డి, అధికారులు, వలంటీర్లతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదల ఇంట సంక్షేమ పథకాల పంట పండుతోందన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థతో అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తప్పకుండా జగనన్నను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ..

బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహారం పట్ల సూపర్‌వైజర్ అనురాధను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, డీటీ సోమేశ్వరీ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉదయ్ కిరణ్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వేల్పనూరులో ఎమ్మెల్యే శిల్పాకు నీరాజనం

మాజీ ఎమ్మెల్యే బుడ్డా స్వగ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

- ప్రజల నుంచి విశేష స్పందన
- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి ఘన స్వాగతం
- నూతన సచివాలయ భవనం, అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభం


వేల్పనూరులో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెంట నడుస్తున్న గ్రామస్తులు

వెలుగోడు: ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బుధవారం టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి స్వగ్రామం వేల్పనూరులో చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యేకు జనం నీరాజనాలు పలికారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు, వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వైఎస్ఆర్‌సీపీ గ్రామ నాయకులు అంకిరెడ్డి, జనాభారెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఎదురెళ్లి ఆహ్వానించారు. బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. పూలవర్షం కురిపిస్తూ మహిళలు హారతులు పట్టారు.

నూతన సచివాలయ భవనం ప్రారంభం

వేల్పనూరు గ్రామంలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన 1వ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారధులతో సమావేశమై ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. గ్రామంలోని 1, 2వ సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన 26 పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే రూ. 12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. నాలుగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన ప్రయోజనంతో పాటు ప్రతిపక్షం, ఎల్లో మీడియా సాగిస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించి.. వారి ఆశీర్వాదం తీసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన మూడేళ్లలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేసి.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం చెప్పారని ప్రశంసించారు. మంచి చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, మండల జేసీఎస్ కన్వీనర్ తిరుపం రెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు అంకిరెడ్డి, ఎంపీటీసీలు జనాభా రెడ్డి, వెంకట రామిరెడ్డి, పోతం అంకి రెడ్డి, సి.అంకి రెడ్డి, హరినాథ్ రెడ్డి, సర్పంచ్ సర్దార్ మియా తదితరులు పాల్గొన్నారు.


కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

క్రీడానైపుణ్యాలు పెంపొందించుకోవాలి


బిజినవేములలో క్రీడా ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ రవియాదవ్

నందికొట్కూరు రూరల్ : గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు పెంపొందిచుకోవాలని బిజినవేముల సర్పంచ్ రవియాదవ్, ఎంపీపీ మురళీ కృష్ణారెడ్డిలు సూచించారు. బుధవారం మండల పరిధిలోని బిజినవేముల జెడ్పీహైస్కూల్ ఆవరణలో అండర్ 14, 17 బాలుర స్కూల్‌గేమ్స్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. అనంతరం షటిల్ పోటీల్లో గెలుపొందిన కొణిదేల క్రీడాకారులకు అధికారులు, నాయకులు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంఈఓ ఫైజున్నిసా, జెడ్పీటీసీ కరిమున్నిసా పీఈటీలు శ్రీనాథ్, రవి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం

పాములపాడు :విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఎంపీడీఓ గోపీకృష్ణ, సర్పంచు మేకల భాగ్యమ్మ అన్నారు. బుధవారం స్థానిక ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బాలబాలికలు అండర్ 17 విభాగంలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు. ఎంపికైన జట్లను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎస్‌జీఎఫ్ సమన్వయకర్త నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, హెచ్‌ఎంలు వెంకటసుబ్బమ్మ, కృష్ణమూర్తి, నంద్యాల స్కూలు గేమ్స్ కార్యదర్శి శ్రీనాథ్, పీఈటీలు రాజశేఖర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఎంపిక పోటీలు

పగిడ్యాల: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో రెండవ రోజైన బుధవారం ఎంపిక పోటీలు కొనసాగాయి. అండర్ -17 విభాగం ఎంపిక పోటీలను మండల విద్యాధికారులు సుభాన్, మురళీమోహన్‌రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మధుసూదన్‌రావు, ఎస్‌జీఎఫ్ కో ఆర్డినేటర్ టి.క్రిష్ణ, ఫిజికల్ డైరెక్టర్‌లు శ్రీధర్‌కుమార్, వెంకటేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

తాలూకా స్థాయి క్రీడలకు 130 మంది ఎంపిక

జూపాడుబంగ్లా: రెండు రోజులపాటు కొనసాగిన మండల స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో ప్రతిభ కనపరచిన 70 మంది బాలురు, 60 మంది బాలికలను తాలూకా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు స్కూల్‌గేమ్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులు, పీఈటీలు స్వరూప, పద్మమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఆత్మకూరు : స్థానిక ఏపీఎస్సార్‌టీసీ డిపో ఆవరణలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ మహేంద్రుడు బుధవారం తెలిపారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇంకా ఏమైనా సౌకర్యాలు, డిపో అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రయాణికులు సెల్ నెంబర్ 9959225801 కు ఫోన్ చేయాలని కోరారు.

ఎన్‌ఎంయూకు ప్రభుత్వ గుర్తింపు

ఆత్మకూరు: ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్‌కు ప్రభుత్వం అతిపెద్ద యూనియన్‌గా గుర్తింపునిచ్చిందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షఫివుల్లా తెలిపారు. పట్టణంలోని ఏపీఎస్సార్‌టీసీ ఆవరణలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమ యునియన్‌కు గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యునియన్ డిపో కార్యదర్శి ఎంఎం బాషా, సీఐ తిమ్మయ్య, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ సంబరాలు

నందికొట్కూరు: స్థానిక బస్టాండు ఆవరణలో ఎన్‌ఎంయూ డిపో సెక్రటరీ వైడీఆర్ స్వామి ఆధ్వర్యంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ జీఓ నెంబరు 96 ద్వారా నేషనల్ మజ్దూర్ యూనియన్‌కు అసోసియేషన్‌గా గుర్తింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ఆత్మకూరురూరల్: మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన లక్ష్మన్న (42) అనే కౌలు రైతు మంగళవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 5.50 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసిన లక్ష్మన్న పంట దిగుబడులు సరిగా రాక రూ.12 లక్షల వరకు అప్పులు అయినట్లు భార్య మల్లమ్మ తెలిపింది. ఈ విషయంపై తరుచూ మదన పడుతు ఉండే వాడని చెప్పింది. లక్ష్మన్నకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఒక కుమార్తెకు వివాహం జరిగింది. భార్య ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి లక్ష్మన్న మృత దేహానికి పోస్టు మార్టం జరిపించారు.

హైవే పనులు వాయిదా వేయండి

పాములపాడు: పంట చేతి కొచ్చే సమయం ఆసన్నమైందని, నెల రోజులు గడిస్తే దిగుబడులు చేతికొస్తాయని అంత వరకు నేషనల్ హైవే పనులు నిలిపివేయించాలని ఆత్మకూరు ఆర్డీఓ దాసును బుధవారం రైతులు కోరారు. మండల కేంద్రం మీదుగా వెళ్తున్న ఆర్డీఓను రైతులు కలిశారు. సాగులో ఉన్న పైర్లను చూపించారు. ప్రస్తుతం నేషనల్ హైవే పనులు ప్రారంభించారని, దీంతో పొలాల్లో ఉన్న పైర్లు నాశనమవుతాయని తెలిపారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల వల్ల ఇబ్బంది పడ్డామని, పెట్టుబడులు పెట్టి చమటోడ్చామని వాపోయారు. ఆర్డీఓ మాట్లాడుతూ మా చేతుల్లో ఏమి లేదని, రైతుల ఖాతాల్లో పరిహారం డబ్బు జమ అయినప్పటికే పొలాలు రైతులవి కావన్నారు. ఏ క్షణంలోనైనా పనులు ప్రారంభమయ్యే అవకాశమున్నందున పైర్లు వేయకుండా ఉండాలని సూచించారు. తహసీల్దార్ రత్నరాధిక ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ దాసు

మిడుతూరు: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన మిడుతూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల(మెయిన్) లోని పోలింగ్ కేంద్రాలను ఆత్మకూరు ఆర్డీఓ దాసు పరిశీలించారు. ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు- నేడు కింద పనులు జరగలేదా అని పాఠశాల హెచ్‌ఎం సాయి తిమ్మయ్యను అడిగితెలుసుకున్నారు. ఈ పాఠశాల నాడు-నేడు కింద ఎంపిక కాలేదని, నాబార్డ్ కింద ఎంపికై పనులు అంసపూర్తిగా నిలిచిపోయాయని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆర్డీఓ కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందజేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఖాళీ మద్యం బాటిళ్లు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో హెచ్‌ఎంను మందలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఆర్ఐ మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మహానంది: మహానంది మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ జనార్దన్‌శెట్టి పరిశీలించారు. డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, వీఆర్‌ఓలతో కలిసి తిమ్మాపురం, అబ్బీపురం, బుక్కాపురం, తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని బిజినవేములలోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ రాజశేఖర్‌బాబు బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని బీఎల్‌వోలు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటు హక్కు నమోదు చేయించడంపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. కార్యక్రమంలో డీటీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పాములపాడు: మండలంలోని పోలింగ్ బూత్‌లను ఆర్డీఓ దాసు, తహసీల్దార్ రత్నరాధిక బుధవారం పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 39 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ప్రస్తుతం వాటిలో విద్యుత్ సౌకర్యం, భద్రతా ఎలా ఉందని పరిశీలించారు. నివేదికలనుపై అధికారులను పంపిస్తామని వివరించారు.

ఐఏబీ సమావేశంలో కేసీకి నీటి విడుదలపై స్పష్టత

జూపాడుబంగ్లా: ఈనెల 15న రెండో పర్యాయం జరగనున్న సాగునీటి సలహామండలి సమావేశంలో కర్నూలు-కడప కాల్వకు సాగునీటి సరఫరా విషయమై స్పష్టత లభిస్తుందని కేసీ కాల్వ ఏఈ లు నరేష్, శ్రీనివాసనాయక్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సుంకేసుల డ్యాం నుంచి కేసీ కాల్వకు సరఫరా చేస్తున్న నీటిని బంద్‌వేసినట్లు తెలిపారు. శుక్రవారం జరగనున్న కేసీ ఆయకట్టు కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ కొందరు రైతులు పట్టించుకోకుండా వరి సాగు చేస్తున్నారన్నారు. ఐఏబీ సమావేశంలో కేసీ కాల్వకు ఎప్పటిదాకా సాగునీటిని సరఫరా చేస్తారనే విషయమై ఉన్నతాధికారుల సమీక్షలో వెల్లడవుతుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తొందర పడి వరినాట్లు వేసుకోవద్దని కేసీ కాల్వ ఏఈ లు రైతులకు సూచించారు.

దేవస్థాన వైద్యశాలకు విరాళం


మందులను అందజేస్తున్న దాతలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బ్రదర్స్ రిటైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పలు రకాల మందులను దేవస్థానానికి విరాళంగా అందజేశారు. జ్వరం, ఒళ్లు నొప్పులు, బలహీనత, గ్యాస్ట్రబుల్ తదితర వాటి నివారణ, ఎముకల బలానికి అవసరమైన ఔషధాలను వీరు అందజేశారు. దేవస్థాన వైద్యశాలకు అందజేసిన ఔషధాల విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని దాతలు తెలిపారు. మందులను సహాయ కార్యనిర్వాహణాధికారి ఎం.హరిదాసుకు అందజేశారు.